బీఎన్‌రెడ్డినగర్‌లో త్వరలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని వైదేహినగర్ నార్త్ కాలనీ రోడ్డు నం.12/1 ప్లాట్ నం.256 నుంచి రోడ్డు నం.8/1 వరకు అవసరమైన చోట్ల నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను త్వరలో ప్రారంభిస్తామని జలమండలి మేనేజర్ సిరివెన్నెల తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ కాలనీ సంక్షేమ అధ్యక్షులు పొగుల రాంబాబు విజ్ఞప్తి మేరకు జలమండలి మేనేజర్ సిరివెన్నెల డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపట్టనున్న ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజేందర్‌రెడ్డి, వేణుగోపాల్, ప్రసాద్, రాజు, శ్రీనివాస్, ప్రభాకర్, చక్రధర్, కృష్ణ, కోటేశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

'ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించండి'

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని ఎల్‌బీనగర్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌కు బీజేపీ రాష్ట్ర నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత కాలంగా ఎల్‌బీనగర్ చింతలకుంట నుంచి పనామా చౌరస్తా వరకు రాత్రి 11 గంటల తర్వాత వచ్చే ట్రావెల్స్ బస్సులు రాత్రి 9గంటల నుంచే బస్సు స్టాప్‌ల్లో నిలపడం మూలంగా ఆ సమయంలో అటుగా వచ్చే ఉద్యోగులు, మహిళలు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుర్వి రాజుగౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

'ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించండి'

హయత్‌నగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఇంజాపూర్ ల్యాండ్ మార్క్ కాలనీకి వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఒంగి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి మరో స్తంభం వేయాలని విద్యుత్ శాఖ డీఈఈ నరేష్ కుమార్‌కు బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కొండ్రు పురుషోత్తం సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చిగళ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలతో టీఎల్ఎఫ్ ప్రత్యేక సమావేశం

మన్సూరాబాద్, జూలై 7(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ జైపురికాలనీ కమ్యూనిటీ హాలులో వివిధ మహిళా సంఘాల సభ్యులతో సోమవారం టౌన్ లెవల్ ఫెడరేషన్ (టీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్ హాజరయ్యారు. ఇందులో భాగంగా ఇందిరా మహిళా వారోత్సవాలు, వడ్డీ లేని రుణాలు, కొత్త గ్రూపుల ఏర్పాటు వంటివి చర్చించడంతో పాటు ఉపాధి రంగాలైన టైలరింగ్ స్టిచ్చింగ్ యూనిట్లు, ర్యాపిడో రైడింగ్, వ్యక్తిగత రుణాలు, ఐఈసీ, ఎస్ఐసీ వంటి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో డీపీఓ బలరాం, యూజీడీ సెక్షన్ ఇన్‌చార్జి మమత, బీజేపీ నాయకులు రావుల శ్రీనివాస్, మైనం రాజేష్, సరస్వతి, టౌన్ లెవల్ ఫెడరేషన్, స్లామ్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు, రిసోర్స్ పర్సన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

● ఖిల్లా మైసమ్మ ఆలయంలో..



నగర శివార్లలో అతి పురాతనమైన ఎన్‌టీఆర్‌నగర్ ఖిల్లా మైసమ్మ దేవాలయాన్ని సోమవారం విదేశీ యాత్రికులు సందర్శించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని కోటను కలియదిరిగారు. కోట చుట్టు తిరుగుతు ఫొటోలు తీసుకున్నారు. వారికి ఖిల్లా మైసమ్మ ఆలయం, కోట చరిత్రను గైడ్ వివరించారు.

- ఎల్‌బీనగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి)

'ఇళ్ల స్థలాలు కేటాయించండి'

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఇళ్ల స్థలాలను కేటాయించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇళ్లు లేకపోవడంతో ప్రైవేటు స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నామని తహసీల్దార్‌కు తెలిపారు. గ్రామంలోని సర్వే నంబర్ 238లోని ప్రభుత్వ భూమిలో ఇళ్లు లేని తమకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యార నరసింహ, ఎల్లమ్మ, రత్నమ్మతో పాటు పలువురు ఉన్నారు.

బార్ అసోసియేషన్ కార్యాలయం పునఃప్రారంభం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూలై 7(ఆంధ్రజ్యోతి): రెనోవేషన్ చేసిన రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని సోమవారం పునఃప్రారంభించారు. బార్ అసోసియేషన్‌కు ఫర్నీచర్‌ను అడ్వకేట్స్ మ్యూచ్యువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ స్పాన్సర్ చేసింది. సొసైటీ అధ్యక్షుడు పి.శ్రీనాథ్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కార్తిక్ బాసెట్టి, లైబ్రేరియన్ వెంకటయ్య, తోర్నాల గిరి, శాయిరెడ్డి, లింగం, జ్యోతి, అనసూయ, ఇంద్రవర్ధన్‌గౌడ్, జిల్లా రమేష్, నర్సింగ్‌రావుజీ, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయూ

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ ఎల్‌బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య నగర్‌లో ఆటో యూనియన్ అధ్యక్షులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దేశ వ్యాప్త సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధ్యక్షులు కడారి రాములు, ఆటోడ్రైవర్లు చిన్నరాజు, సూరి, రామకృష్ణ, రాజేందర్, బొక్కలయ్య, ఎల్.లక్ష్మణ్, శ్రవణ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేతారెడ్డి

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి: శ్వేతారెడ్డి

సైదాబాద్, జూలై 7(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతా రెడ్డి కోరారు. సోమవారం లక్ష్మీనగర్ కాలనీలో రూ.10.35లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కొందరు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని అన్నారు. స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ శిరీష, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సీఎస్ రెడ్డి, కార్యదర్శి రవిందర్ రెడ్డి, నరసింహమూర్తి, శ్యాంసుందర్‌రెడ్డి, లోచన్ సింగ్, శ్రీనివాస్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట, జూలై 7 (ఆంధ్రజ్యోతి): కాలనీలు, బస్తీలలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి సూచించారు. చంపాపేట డివిజన్ మారుతీనగర్ కాలనీలోని ప్రధాన రహదారి అగర్వాల్ కంటి ఆస్పత్రి నుంచి చంపాపేటలోని జీహెచ్ఎంసీ మోడల్ మార్కెట్ వరకు జీహెచ్ఎంసీ నిధులు రూ.2కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, రాజిరెడ్డికాలనీలో రూ.40లక్షలతో చేపట్టిన ఇంటర్నల్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, బీజేపీ నాయకులు టింగ్లీకర్ రాజేష్, గాజుల శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సుమిత్‌సింగ్, అంజి, శ్రీనివాస్, రాజిరెడ్డికాలనీ అధ్యక్షుడు క్రాంతికుమార్, కార్యదర్శి బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

ఎమ్మెల్యే సబితారెడ్డి



హనుమాన్ ఆలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల, తదితరులు

సరూర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామని, భక్తుల అభీష్టానికనుగుణంగా సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. మీర్‌పేట్ పాత గ్రామంలోని బురుజు సమీపంలో గల పురాతన హనుమాన్ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం దాదాపు రూ.15లక్షల వ్యయంతో నిర్మించనున్న షెడ్డు పనులకు సోమవారం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ ఆలయాలను ప్రశాంతమైన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు. భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కౌన్సిల్ బీజేపీ మాజీ ఫ్లోర్ లీడర్ కీసరి గోవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ

24, 27 తేదీల్లో నాగోల్‌లో బోనాలు

మన్సూరాబాద్, జూలై 7(ఆంధ్రజ్యోతి): నాగోల్ డివిజన్ పరిధిలో బోనాల పండుగను ఈ నెల 24, 27వ తేదీల్లో నిర్వహించనున్నట్లు నాగోల్ గ్రామ రామాలయ, పోచమ్మ, మహంకాళి దేవాలయాల చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం కురుమ తెలిపారు. రామాలయంలో నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో యెగ్గె మల్లేశం కురుమ మాట్లాడారు. ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని నాగోల్‌లో 24న కాటమయ్య బోనాలు, 27న గ్రామ దేవతలకు బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేందర్‌యాదవ్, గ్రామ కమిటీ సభ్యులు, పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్‌రెడ్డి

అమ్మవారి ఆలయాలను సుందరీకరించాలి

వనస్థలిపురం, జూలై 7(ఆంధ్రజ్యోతి): బోనాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో అమ్మవారి ఆలయాల వద్ద, కాలనీల ప్రధాన రహదారులను సుందరీకరించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం వనస్థలిపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీధి దీపాలు వెలిగే విధంగా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ బీజేపీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు నూతి శ్రీనివాస్, నీళ్ల అంజన్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సురమాంబిక అమ్మవారికి వెండి ఆభరణాలు



కంఠమహేశ్వరాలయంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్, తదితరులు

కొత్తపేట, జూలై 7(ఆంధ్రజ్యోతి): కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ సత్యానగర్‌లోని కంఠమహేశ్వరాలయంలో సురమాంబిక అమ్మవారికి వెండి ఆభరణాలను సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేకంగా ఆయన వెండి పట్టీలు, వెండి కళ్లు చేయించారు. సోమవారం ఆలయంలో వాటికి ప్రత్యేక పూజలు చేయించి, సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్ గౌడ్, రమేష్‌గౌడ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్, నాయకులు వగ్గుల సత్యనారాయణ, గట్టు మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బోనాల చెక్కులు పంపిణీ



సైదాబాద్ డివిజన్ పరిధిలో బోనాల వేడుకలు నిర్వహించే అమ్మవారి ఆలయాల నిర్వాహకులకు సోమవారం బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి

- సైదాబాద్, జూలై 7 (ఆంధ్రజ్యోతి)

ఆజంపుర డివిజన్‌లో రూ.3.50కోట్లతో అభివృద్ధి పనులు

● మలక్‌పేట ఎమ్మెల్యే బలాల



ఆజంపురలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ఆజంపుర డివిజన్‌లో 18 అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.3.50కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయించానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. సోమవారం ఆజంపుర డివిజన్‌లోని ఆజంపుర ఆర్‌యూబీ నుంచి నవాబ్ షా ఆలం కళాశాల వరకు రూ.38లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఐజాజ్ స్కూల్ లేన్‌లో రూ.30లక్షల వ్యయంతో వరద నీటి కాలువను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.2 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. మిగతా కోటిన్నర రూపాయల వ్యయంతో వరద నీటి కాలువల పునరుద్ధరణ పనులు, ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు, మూడు చోట్ల నూతన కమ్యూనిటీహాల్ నిర్మాణానికి ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షేక్ మోహీయుద్దీన్ అబ్రార్, సయ్యద్ అలీం, అనాస్ ఖాద్రీ, జీహెచ్ఎంసీ ఏఈ మల్లికార్జున్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



రామచందర్‌రావును సన్మానిస్తున్న వినోద్‌కుమార్, శంకర్‌రెడ్డి, తదితరులు

మలక్‌పేటలో బీజేపీని పటిష్ఠం చేయాలి

చాదర్‌ఘాట్/సరూర్‌నగర్, జూలై 7(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట నియోజకవర్గంలో బీజేపీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రామచందర్‌రావును సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వంజరి వినోద్‌కుమార్, కొలన్ శంకర్‌రెడ్డి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నవీన్ పటేల్ కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మలక్‌పేటలోని డివిజన్ల వారీగా బీజేపీని మరింత పటిష్ఠం చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర కార్యవర్గసభ్యులకు ఆయన సూచించారు.

'నిబంధనలను పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ'

కొత్తపేట, జూలై 7(ఆంధ్రజ్యోతి): నిబంధనలను పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి తెలిపారు. సోమవారం ఆదిభట్ల జడ్‌పీహెచ్ఎస్ నుంచి 30 మంది విద్యార్థులు రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కును సందర్శించారు. లెక్చర్ హాల్‌లో టీటీఐ అధికారులు వారికి ట్రాఫిక్ నిబంధనలపై యానిమేషన్ చిత్రాలను, రైమ్స్ ప్రదర్శిస్తూ నిబంధనలను వివరించారు. ఈ సందర్భంగా పార్కులో విద్యార్థులు హెల్మెట్లు పెట్టుకుని సైకిళ్లు నడిపారు. కార్యక్రమంలో హీరో మోటో కార్ప్ సేఫ్టీ ట్రైనర్ ప్రవీణ్, సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

డీడీ కౌన్సెలింగ్‌కు కుటుంబ సభ్యులతో 68 మంది హాజరు

రాచకొండ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపి తనిఖీల్లో పట్టుబడిన మద్యం ప్రియులకు టీటీఐ లెక్చర్ హాల్‌లో డీడీ కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్‌కు కుటుంబ సభ్యులతో 68 మంది మద్యం ప్రియులు హాజరయ్యారు. మద్యం మత్తులో వాహనలు నడిపితే కలిగే అనర్థాలను విశ్రాంత ఇన్‌స్పెక్టర్ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్‌పీఓ అల్లూరయ్య, సిబ్బంది వీడియో క్లిప్పులు ప్రదర్శిస్తూ వివరించారు.

ఘనంగా విఠల్ రుక్మాబాయి రథోత్సవం

చాదర్‌ఘాట్, జూలై 7(ఆంధ్రజ్యోతి): ముసారాంబాగ్‌లోని శ్రీ విఠల్ రుక్మాబాయి దేవాలయంలో ఏకాదశి మహోత్సవంలో భాగంగా తెలంగాణ మరాఠా సమాజ్ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విఠల్ రుక్మాబాయి రథోత్సవం ఆదివారం అర్ధరాత్రి వరకు వైభవంగా నిర్వహించారు. దారి పొడవునా శ్రీ విఠలేశ్వరునికి భజన కీర్తనలను భక్తులు ఆలపిస్తుండగా రథోత్సవం ముందుకు సాగింది. సోమవారం ఉదయం స్వామివారికి హారతి, అర్చన, మహబోగము నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సుందర్‌రావు వాగ్‌మారే, ఉపాధ్యక్షుడు రాజేష్ వాగ్‌మారే, ప్రధాన కార్యదర్శి నితేష్ రావు జోగడ, సంయుక్త కార్యదర్శి అశోక్‌రావు సదావలేతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చంపాపేట, జూలై 7(ఆంధ్రజ్యోతి): 33/11కేవీ లక్ష్మీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఆయా కాలనీలలో మంగళవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని క్రిష్ణానగర్, వినయ్‌నగర్, ఎస్ఎస్ఆర్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, శ్రీనివాసనగర్, బాలాజీనగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

మిధాని బస్‌డిపో ఎస్సీ, ఎస్టీ సెల్ నూతన కమిటీ

చంపాపేట, జూలై 7(ఆంధ్రజ్యోతి): కంచన్‌బాగ్‌లోని మిధానీ ఆర్టీసీ బస్‌డిపో ఎస్సీ, ఎస్టీ సెల్ నూతన కమిటీ డిపో ప్రెసిడెంట్‌గా ఎల్.రమేష్ నాయక్ నియమితులయ్యారు. ఎస్సీ, ఎస్టీ హయత్‌నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ ముఖ్య సలహాదారులు వి.సుభాష్, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిపో నూతన కమిటీ చీఫ్ అడ్వైజర్‌గా వై.తిరుపతయ్య, అడ్వైజర్‌గా బి.నాగరాజు, డిపో ప్రెసిడెంట్‌గా .రమేష్ నాయక్, డిపో సెక్రటరీగా జి.శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.వెంకటేశ్వర్లు, పబ్లిసిటీ సెక్రటరీగా కె.చంద్రయ్య, ట్రెజరర్‌గా ఏ.లక్ష్మమ్మ, కమిటీ సభ్యులుగా ఎం.సంతోష, ఎస్.సంతోష, ఎస్.స్వాతి, మోతీలాల్, బి.శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ అధ్యక్షుడు ఎం.ఆనందం, కార్యదర్శి నిరంజన్, హైదరాబాద్ రీజినల్ కమిటీ సెక్రటరీ ఎం.శంకర్, హయత్‌నగర్ డివిజనల్ చైర్మన్ దుబ్బాక జంగయ్య, కార్యదర్శి కత్తి రాములు, ఏ.భాస్కర్, బి.జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కటకం నర్సింగ్‌రావు

బీసీల రాజ్యాధికారమే 'మాస్' లక్ష్యం: నర్సింగ్‌రావు

మన్సూరాబాద్, జూలై 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను గ్రామం నుంచి పట్టణ స్థాయి వరకు ఏకం చేసి 2028లో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మన ఆలోచన సాధన సమితి (మాస్) పని చేస్తోందని మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్‌రావు తెలిపారు. సోమవారం నాగోల్ డివిజన్ పరిధిలోని మాస్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సును కటకం నర్సింగ్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఓయూ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీరామ్ షెపర్డ్, ఫార్మాసూటికల్ పరిశ్రమ ఎండీ వెంకటేశ్వర్లు, మాస్ వ్యవస్థాపక సభ్యుడు, గౌరవాధ్యక్షుడు గడ్డం నర్సింహాగౌడ్ హాజరై మాట్లాడారు. ప్రతీ గ్రామంలో అధిక మొత్తంలో ఉన్న బీసీ కులాలను ఏకం చేసి చైతన్యపర్చాలని మాస్ సభ్యులకు సూచించారు. ఏ ఎన్నికలు వచ్చినా అందరూ ఏకమై బీసీలు అత్యధిక స్థానాల్లో పోటీ చేసి గెలుపొందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ సభ్యులు దొంత ఆనందం, పూస నర్సింహ గంగపుత్ర, నేరెళ్ల దేవేందర్, తడక యాదగిరి, గుండ్ల అంజనేయులుగౌడ్, కోరంగి దుర్గారాణి, విద్యాసాగర్ ముదిరాజ్, పంతంగి విఠలయ్య గౌడ్, బచ్చనబోయిన శ్రీనివాస్‌యాదవ్, గోద మల్లికార్జున్‌గౌడ్, వివిధ జిల్లాల నుంచి పెద్దఎత్తున సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

'అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోండి'

సరూర్‌నగర్ : బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో అనేక వెంచర్లు ఏలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్నాయని, తక్షణమే సదరు అక్రమ లేఅవుట్లను అడ్డుకుని నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బీజేపీ బడంగ్‌పేట్ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పార్టీ నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలాపూర్‌లోని 90, 272, 273, 275, 276, 277, 278, 281 సర్వే నంబర్లతో పాటు మల్లాపూర్‌లోని సర్వే నంబర్.59లో హెచ్ఎండీయే అనుమతులు లేకుండా లేఅవుట్లు చేసి అమాయక ప్రజలకు ప్లాట్లు అంటగడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ అక్రమ లేఅవుట్లు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని, అధికారులు స్పందించి సదరు లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు.

PUBLIC NOTICE

The General Public are hereby cautioned that My client Smt. Lakapally Jyothi Jagdish W/o L Jagdish aged about 79 years, Occ: House Wife, R/o H. No 4-7-158, Esamiya Bazar, Koti, Hyderabad, Telangana having Permanent address at behind Rajya Lakshmi Theater, Saraswathi Nagar, Uppal, Medchal Malakjgiri District, Telangana do hereby state as follows:

My client is absolute owner and peaceful possessor of Open Plot No 491, admeasuring 300 square yards in Survey No 60, Sri Ramana Colony, Karmanghat Village, Saroornagar Mandal, Ranga Reddy district, Telangana having bounded by North: Plot No 490, South: Plot no 492, East: 30 Ft Road, West: Plot No 478 having purchased the same from her vendors Sri Balam Jangaiah and Others through registered Sale deed bearing 7574 of 1981 dated: 05-10-1981 at Sub register office, Hayathnagar.

My client further states that, recently my client came to know that some unknown social elements, land grabbers, mediators and real estate brokers having colluded with each other are trying to alienate the property using fabricated and sham documents and are selling to some innocent persons and also trying to cheat the general public. My client further states that she is taking initiative steps and the general public, financial institutions and banks are hereby cautioned not to enter any transactions in respect of the above said properties through the fabricated and sham documents. If any person or persons or institutions are ignoring this cautions notice publication and enter into any sort of dealings with some unknown social elements, land grabbers, mediators and real estate brokers or any illegal persons in respect of the above said Plot No 491, admeasuring 300 square yards in Survey No 60, Sri Ramana Colony, Karmanghat Village Saroornagar Mandal and Ranga Reddy district, which is not binding on my client and my client is not responsible or liable for such transactions. The illegal purchasers are liable for civil and criminal prosecution under court of law.

ANIRUDH. N @ ANIRUDH NELLIKONDA,
Associate/Advocate
Supreme Court of India/High Court for the State of Telangana, Joint Secretary 2025-26- THCAA, High Court, Telangana
Executive Member 2022-23 -THCAA, High Court, Telangana, Panel Member-HCLSC, High Court, Telangana
Ph. No: 9666666405

హయత్‌నగర్‌లో డిప్యూటీ కమిషనర్ పర్యటన



హయత్‌నగర్‌లో పర్యటిస్తున్న డిప్యూటీ కమిషనర్ యాదయ్య, కార్పొరేటర్ నవ జీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 7 (ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి హయత్‌నగర్‌లోని లక్ష్మీ ప్రియనగర్ కాలనీలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వీధి లైటు, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కాలనీ వాసులు డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో ఉన్న కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీఈఈ నీలిమా, చంద్రశేఖర్, జవాన్ రాంచందర్, నాగయ్య, యాదయ్య, సంక్షేమ సంఘం నాయకులు మధు, శ్రీధర్‌గౌడ్, ఉపేందర్‌గౌడ్, పరుశరాములు, మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్

రామకృష్ణానగర్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను సోమవారం హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కాలనీ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నిర్మాణం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు, తదితరులు పాల్గొన్నారు.

KRANTI CO- OPERATIVE URBAN BANK LIMITED

H.No.7-4-158, 2nd Floor, HOTEL Samrat Complex Main Road, Balanagar, Hyderabad-500011
Ph: 29706349, 23777214, 23777215, Website: www.kranthibank.in, Email: kcubceo@krantibank.in Regd.No.TBC-626

BALANCE SHEET AS ON 31ST MARCH 2025

Sl. No.	CAPITAL & LIABILITIES	Schedule	As on 31.03.2025 (In Thousands)	As on 31.03.2024 (In Thousands)	Sl. No.	ASSETS	Schedule	As on 31.03.2025 (In Thousands)	As on 31.03.2024 (In Thousands)
1	Capital	1	27,120.700	28,205.800		Cash and Balance with RBI	6	10,401.496	12,908.956
2	Reserves and Surplus	2	48,035.506	53,326.254		Balances with banks and money at Call and Short Notice	7	166,898.428	130,900.654
3	Deposits	3	805,458.414	639,575.819		Investments	8	218,467.530	158,226.767
4	Borrowings	4	000.000	000.000		Advances	9	476,115.459	403,280.598
5	Other Liabilities and Provisions	5	73,456.853	62,419.353		Fixed Assets	10	15,680.303	13,880.079
						Other Assets	11	66,508.257	64,330.172
							TOTAL	954,071.473	783,527.226
						Contingent Liabilities Bills for Collection	12	3,498.253	3,034.954
		Total	954,071.473	783,527.226		Notes of Accounts	18		

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED ON 31ST MARCH 2025

Sl. No.	PARTICULARS	Schedule	For the year ended 31.03.2025 (In Thousands)	For the year ended 31.03.2024 (In Thousands)	Sl. No.	PARTICULARS	Schedule	For the year ended 31.03.2025 (In Thousands)	For the year ended 31.03.2024 (In Thousands)
I.	INCOME				III.	PROFIT/LOSS			
1	Interest Earned	13	78,981.427	66,268.787		Net Profit/Loss(-) for the year		5,351.818	5,371.690
2	Other Income	14	6,750.290	6,256.750		Profit/Loss(-) brought forward		5,690.672	5,311.817
		TOTAL	85,731.717	72,525.537		TOTAL		11,042.490	10,683.507
II.	EXPENDITURE				IV.	Appropriations			
1	Interest Expenses	15	44,186.599	37,448.807		Transfer to Statutory Reserves		1,444.991	1,450.356
2	Operating Expenses	16	34,335.762	27,115.930		Transfer to Other Reserves - Amortization of Amalgamation Loss		5,000.00	000.000
3	Provisions and Contingencies	17	1,857.538	2,589.110		Transfer to Govt/Proposed Dividend		3,825.097	3,542.479
		TOTAL	80,379.899	67,153.847		Balance carried over to Balance Sheet		772.402	5,690.672

Place: Balanagar
Dt: 13.06.2025

Sd/- Pabba Balaiah, Chairman
Sd/- Babbula Rajeshwar Rao, Vice Chairman
Sd/- CA N.P.Asawa Porf. Directors

M Somasekhar
Chief Executive Officer

M/s. Grandhi & Associates
Chartered Accountants - Firm No.001005S
CA G.V.Ramavataram
Membership No: 027587
UDIN: 25027587BMJUKO8012